తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
16 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలు..

- అందరూ కలిసి ఒకే చోట ఆనందంగా గడిపే నిలయం ఉమ్మడి కుటుంబం..
- నేను చెప్పిందే కరెక్ట్ అనే భావనలో బ్రతుకుతూ కుటుంబం చిన్నాభిన్నం..
- మనస్సును తేలిక చేసే నిలయాలే దేవాలయాలు..




**మణుగూరు, ఏప్రిల్ 15 (జనంసాక్షి):** మానవ జీవన విధానంలో ప్రముఖమైన విషయాలు జీవనం, ఆచారాలు, వ్యవహారాలు, ప్రమాణాలు, పద్ధతులు అలవాట్లు సంబంధాలు సంస్కృతిని సూచించే సంకేతాలు.సంస్కృతి సంప్రదాయాలు కాలం మారుతున్న కొద్దీ కనుమరుగవుతున్నాయి. భారతదేశంలోని ఆచారాలు సంప్రదాయాలు అలవాట్లు చాలా వైవిధ్యమైనవి వాటికి ప్రత్యేక స్థానం కల్పించబడినవి మన దేశాన్ని ఇతర దేశాలు వస్త్రధారణలో కట్టుబొట్టు మంచి చెడు పద్ధతులు అలవాట్లను సంప్రదాయాలను ఆదర్శంగా తీసుకొని ఆచరిస్తుంటారు.

**కుటుంబం :**
మొదట అందరూ ఒకే కుటుంబంలో కలిసి మెలిసి జీవించేవారు. ఆనందాలు ఆప్యాయతలు సంతోషాలు బాధలు పంచుకునే హరివిల్లే ఉమ్మడి కుటుంబం కలిసి ఉంటే కలదు సుఖం అనే మాటల్లోనే తాత, తండ్రి, భార్య, భర్త అక్క చెల్లెలు అన్న తమ్ముళ్ళు మనుమళ్ళు మనుమరాలు ఒకే చోట కలిసి హాయిగా జీవించేవారు. ఉమ్మడి కుటుంబంలో సమస్యలు వస్తే పరిష్కారం అవుతాయి. సంతోషాలైనా,బాధలైనా మేమున్నా మనే ధైర్యాన్ని ఇస్తుంది.

మిగతా 8లో..




# విజేతలకు నగదు బహుమతులు అందజేసిన

## జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో, ఏప్రిల్15(జనంసాక్షి)
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చే 26 ఫిబ్రవరి నుండి 1 మార్చి వరకు చేపట్టిన ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ తయారీ, స్లోగన్ రైటింగ్ తదితరాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పోస్టర్ తయారీ విభాగంలో ఖమ్మం జిల్లా వరంగల్ క్రాస్ రోడ్ లోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని సపురా, రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి పొందారు. ఇట్టి బహుమతికి సంబంధించి సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ సోమవారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సపురా కి అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, డిఇఓ సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరణ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 15(జనంసాక్షి):** ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరించ నున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

మిగతా 2లో..

# సీతారామ కళ్యాణము ప్రత్యక్ష ప్రసారం అనుమతించాలి

## ఎన్నికల కమీషన్ కు ఆమ్ఆద్మీపార్టీ వినతి..



**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 15(జనంసాక్షి):** కోట్లాదిమంది భక్తుల దైవ అభీష్టం అయిన భద్రాచలం సీతారామ కళ్యాణము ప్రత్యక్ష ప్రసారం కు ఎన్నికల సంఘం అనుమతించాలని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు ఓ ప్రకటనలో ఎన్నికల సంఘం ను కోరారు. ఏడాదికి ఒకమారు జరిగే సీతారామ కళ్యాణము ప్రత్యక్షంగా చూడలేక పోయిన భక్తులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూసి భక్తి పునీతం అవుతారని, అలాంటి ప్రజలు ముఖ్యమైన సెంటిమెంట్ ను ఎన్నికల కోడ్ పేరుతో భక్తుల కు అసౌకర్యం కలిగించడం సరికాదని అన్నారు.కోట్లాది భక్తుల ఇలవేల్పు సీతారామ కళ్యాణము తిలకించే భాగ్యం భక్తులకు కలిగించాలని ఆయన ఆప్రకటనలో కోరారు.నిజాం నవాబు కాలం నుంచి రాములవారి కళ్యాణం జరిపి ముత్యాల తలంబ్రాలు ఇవ్వడం మతసామరస్యానికి

మిగతా 8లో..

### నా జీవితం తెరిచిన పుస్తకం


# కష్టపడి పైకి వచ్చా.. మళ్లీ గెలిపించండి..

## మరింత అభివృద్ధి చేస్తా.. నామా నాగేశ్వర రావు



వార్తా మెయిన్‌లో

# ఇల్లందు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ఇ&యం)..



భద్రాద్రి కొత్తగూడెం (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఏరియా ఇల్లందులోఈ రోజు సింగరేణి సంస్థ డైరెక్టర్ (ఇ&యం).. డి.సత్య నారాయణరావు పర్యటించారు. ఈ సందర్భంగా వారు ముందుగా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు ఏరియా వివిధ విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించే ముందు వారు ఇటీవల అనారోగ్యంతో మరణించి నటువంటి ఎంవీఎల్ నరసింహారావు ఇంజనీర్ వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మౌనం పాటించారు. తదుపరివారు అధికారులను ఉద్దేశించి వారి ఆరోగ్యం మరియు కుటుంబ సంరక్షణ బాధ్యతను పట్టించుకోవాలని తెలియజేశారు. అనంతరం వారు ఏరియా లోని 39 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను తనిఖీ చేసి రోజువారు విద్యుత్ ఉత్పత్తి మరియు ప్లాంట్ నిర్వహణ, గ్రాస్ కటింగ్, మాడ్యులర్ క్లీనింగ్, ఇన్వర్టర్ రూమ్, బ్యాటరీ బ్యాంకు, ట్రాన్స్ ఫార్మర్, ట్రాన్స్ మిషన్ లైన్స్ పరిశీలించి గ్రిడ్ కు అనుసంధానం, రోజువారి విద్యుత్ ఉత్పత్తి తదితర వివరాలను సంభందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా జి.యం జాన్ ఆనంద్, ఎస్ ఓ టు డైరెక్టర్ కె వెంకటేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డి.జి.యం (ఇ&యం).. విజయ శేకర్ బాబు, ఇతర అధికారులు క్రిస్టఫర్, దిలీప్ కుమార్, వీరు నాయక్, నాగేశ్వరరావు సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి తదితరులు పాల్గొనారు.

## స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడి మృతి



చిట్యాల ఏప్రిల్ 15(జనం సాక్షి):స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టేందుకు వెళ్లి యువకుడు మృతి చెందిన సంఘటన చిట్యాల పట్టణ శివారులో సోమవారం జరిగింది. చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన నూనె సంజీవ కుమారుడు శ్రవణ్ కుమార్ (22) చిట్యాల పట్టణ శివారులో కేకేఆర్ స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టేందుకు తన స్నేహితులు బాలాజీ ,వెంకన్న, సాయిలు తో కలిసి చిట్యాల కు వచ్చాడు. మధ్యాహ్న సమయంలో స్విమ్మింగ్ పూల్ లో ఈత కొట్టేందుకు అందులో దూకగా ప్రమాదానికి గురైనాడు గమనించిన తోటి వారు శ్రవణ్ కుమార్ కు గాయమైనట్లుగా గుర్తించి స్విమ్మింగ్ పూల్ నిర్వాకులకు తెలిపారు ,హుటా హుటిన చికిత్స నిమిత్తం శ్రవణ్ కుమార్ ను నార్కట్ పల్లి కామినేని హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతి చెందాడు. స్విమ్మింగ్ పూల్ యజమాని కందాడి కృష్ణారెడ్డి స్విమ్మింగ్ పూల్ లో ఎలాంటి నిబంధనలను పాటించకపోవడంతో తన కుమారుడు మృతి చెందాడని శ్రవణ్ కుమార్ తల్లి బుగ్గమ్మ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు .మృతుని తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుకున్నట్లు చిట్యాల ఎస్ఐ-2 కె. లింగయ్య తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని తెలిపారు.

## ఎన్నికలు నామినేషన్ల ప్రక్రియను సజావుగా జరిగేలా రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలి

**లోక సభ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పక్షాలు పూర్తి సహకారం అందించాలి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే . శ్రీనివాస్**




నల్గొండటౌన్, ఏప్రిల్ 15(జనంసాక్షి) సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. లోక సభ ఎన్నికల సందర్భంగా ఈనెల 18 నుండి 25 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, 26 నామినేషన్ల పరిశీలన, 29న ఉపసంహరణ ఉంటుందని వెల్లడించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి ఛాంబర్ లో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఉదయం 11 గంటలనుండి మధ్యాహ్న 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని,మధ్యాహ్నాం 3 తర్వాత నామినేషన్లు స్వీకరించడం జరగదని ఆయన స్పష్టం చేశారు. నామినేషన్ వేయడానికి వచ్చిన అభ్యర్థులు వారితోపాటు, అనుమతించే వ్యక్తులు, వాహనాలు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వివరించారు. నామినేషన్ వేయడానికి ముందే పోటీ చేసే అభ్యర్థి పేరు మీద ఏదైనా జాతీయ బ్యాంకులో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ కోసం కొత్త ఖాతా తెరవాలని ఆయన తెలిపారు. నామినేషన్ల సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 12500 /- రూపాయలు, సాధారణ అభ్యర్థులు 25 వేల రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసి ఉంటుంది అన్నారు.ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాజకీయ పార్టీ ల ప్రతినిధులకు ఆయన అవగాహన కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం అభ్యర్థుల ఖరారు తర్వాత ఎన్నికల ఖర్చుల నిర్వహణ , ఎన్నికల ప్రవర్తన నియమావళి, పాటించవలసిన నియమ నిబంధనలు , ప్రజా ప్రతినిధ్య చట్టం పై వివరంగా తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రచురించే కరపత్రాల విషయంలో ప్రజా ప్రతినిధ్య చట్టంలోని 127 -ఏ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసి ఉంటుందని తెలిపారు. లోక సభ ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు 95 లక్షల కు మించి ఖర్చు చేయకూడదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,కాంగ్రెస్ పార్టీ నుండి అశోక్, టిఆర్ఎస్ అధికార ప్రతినిధి బక్క పిచ్చయ్య, బిజెపి నాయకులు పోతెపాక లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ జనరల్ సెక్రెటరీ యార శ్రీను తదితరులు హాజరయ్యారు.

## వంగవీడు గ్రామంలో హెల్త్ క్యాంపు



మధిర ఆర్.సి ఏప్రిల్ 15. (జనంసాక్షి)

గత వారం రోజుల నుంచి వంగవీడు గ్రామంలో జ్వరాల బారిన ఎక్కువమంది పడటంతో వార్తలకు స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ ఎక్కువగా డెంగ్యూ కేసులు నమోదవుతుండడంతో వంగవీడులో ప్రత్యేకంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ హెల్త్ క్యాంప్ నందు అనారోగ్యంతో బాధపడుతున్న వారికిరక్త పరీక్షలు చేసి ఆ జబ్బులకు అను గుణంగా తగిన మెడిసిన్స్ ఇస్తున్నారు. డెంగ్యూ జరాల బారిన పడిన వారికి ప్రత్యేక పర్యవేక్షణ చేసి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. డెంగ్యూ జ్వరాల బారిన పడిన వారికి తగిన సెలన్ బాటిల్స్ తోపాటు మెడిసిన్స్ ఇస్తున్నారు. తగిన జాగ్రత్తలు చెప్పి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తున్నారు.నాలుగు హెల్త్ టీములు ఏర్పాటు చేసి ఇంటింటికి ఆరోగ్య సర్వే నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై, డెంగ్యూ, చికెన్ గునియా,వడదెబ్బ, జ్వరాలపై అవగాహన కల్పిస్తున్నారు ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్యాంపు నందు 44 మందికి రక్త నమూనాలు సేకరించడం జరిగినది. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త నమూనాలు తీసి టెస్ట్ కు ఖమ్మం పంపించడం జరిగింది. క్యాంపు నందు ఇతరులకు షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ రావు, మరియరాణి, సి.హెచ్.ఓ సుభాషిని, ల్యాబ్ టెక్నీషియన్ పుతిలి భాయ్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ గ్రామ సెక్రెటరీ రాకేష్,, మహిళా ఆరోగ్య కార్యకర్తలు సత్యవాణి, సిహెచ్పి రాజ్యలక్ష్మి, సరస్వతి, సుజాత ఝాన్సీ, ఆశా కార్యకర్తలు పద్మ, వెంకటమ్మ, దివ్య, అరుణకుమారి, సునీత పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు కోట జయరాజు ఉద్యోగ విరమణ సన్మానం



మధిర ఆర్.సి ఏప్రిల్ 15. (జనంసాక్షి)

మహాదేవపురం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయు నిగా పనిచేస్తూ పదవి విరమణ పొందిన కోట జయరాజు దంపతులను సోమవారం పాఠశాల సిబ్బంది ఆధ్వర్యం లో పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.వి. ఎల్.డి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఎంపీపీ మెండెం లలిత, ఎంఈఓ వై.ప్రభాకర్ ఇతర అతిధులు మాట్లాడుతూ 34సంవత్సరాలుగా జయరాజు నిబద్ధత,అంకితభావం తో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని,తాను పనిచేసిన పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు,గ్రామ పెద్దలతో మమేకమై విద్యార్థుల ఉన్నత స్థితికి ఎంతో కృషి చేశారని,ఉత్తమమైన బోధనతో ఆదర్శ ఉపాధ్యాయునిగా,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కాబడ్డారని ఉద్యోగ విరమణ అనంతరం కూడా వారి సేవలు పాఠశాలకు,సమాజానికి అందించాలని పేర్కొన్నారు. కోట జయరాజు తన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని వారు కొనియాడారు.కార్యక్రమం లో పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె నాగూర్ వలి, ఎస్.టి.ఎఫ్ జిల్లా బాద్యులు వై.కోటారెడ్డి, ఫెన్షనర్ సంఘ భాద్యులు తాళ్లూరిఆంజనేయులు, ప్రైమరీ స్కూల్ హెచ్.ఎం. ఈ.వీరయ్య,ఇల్లూరు మాజీ సర్పంచ్ కోటరామారావు,గ్రామ పెద్దలు వాసిరెడ్డినాగేశ్వరరావు, ఆదురి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, జివ్వాజిరవి ,మెట్లప్రసాద్, సంగయ్య,విద్యాసంస్థల అధినేత బి.అంజన బాబు, ఓ.ఎన్.జి.సి జనరల్ మేనేజర్ జిల్లేపల్లిప్రసాద్, ఇల్లూరు,మహదేవపురం గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు,బంధు మిత్రులు ,కుటుంబ సభ్యులు,పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



### అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించేందుకు కృషి చేయాలి.. జిల్లా అదరపు కలెక్టర్.. జిఎస్ లత..

తుంగతుర్తి ఏప్రిల్ 15 (జనం సాక్షి)
లోక్ సభఎన్నికలు నిర్వహిస్తున్న దృష్ట్యా గుర్తించిన అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ జిఎస్. లతా అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తాసిల్దార్లకు. సెక్టోరియల్ ఆఫీసర్స్ , స్టేషన్ హౌస్ ఆఫీసర్స్. లకు నిర్వహించిన ఎన్నికల సమీక్ష సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగుల కోసం ర్యాంపులు. మంచినీరు. టాయిలెట్లు తదితర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల మార్పునకు సంబంధించిన స్పష్టమైన నివేదిక సత్వరమే సమర్పించాలన్నారు. సమస్యాత్మకమైన పోలీస్ స్టేషన్లను గుర్తించి అట్టి సమాచారాన్ని అధికారులకు చేరవేయాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పించేందుకు ముందుగానే చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి అక్కడ తీసుకోవలసిన చర్యల గురించి అధికారులను ఆదేశించారు. తాసిల్దార్లు సెక్టర్స్ ఆఫీసర్స్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న వసతులను సమీక్షించాలన్నారు. ఎన్నికలు సజావుగా జరిపేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని అన్నారు. ఎన్నికల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే అవి అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు ఈ సమావేశంలో తాసిల్దార్ రమణారెడ్డి తో పాటు వివిధ మండలాల తాసిల్దారులు. ఎస్ హెచ్ ఓ లు సెక్టర్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాలకు వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన తునికి మధుకర్ గౌడ్

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం ఏప్రిల్ 15 (జనం సాక్షి ):
తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలకు తునికి మధుకర్ గౌడ్ వాటర్ క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మూడు అంగన్వాడి కేంద్రాలకు వాటర్ సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి అంగన్వాడి టీచర్ సులోచన, కీమా తండా తునికి భాగ్యా, ముల్కలపల్లి శ్యామల , కోట మాధవి బింగి అంబిక, సందపల్లి కాశయ్య, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ

**యాసంగి ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలి : రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



నల్గొండటౌన్, ఏప్రిల్ 15(జనంసాక్షి):
యాసంగి ధాన్యం సేకరణ విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు. సోమవారం తన చాంబర్లో రైస్ మిల్లర్లు, పౌరసరఫరాలు మార్కెటింగ్ తదితర అందిత శాఖల అధికారులతో యాసంగి ధాన్యం సేకరణపై సమీక్షించారు. ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం మొత్తం వివరాలను సమీక్షించడమే కాకుండా, ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత రైతు ఖాతాలో తక్షణమే డబ్బులు జమ అయ్యే ప్రాసెస్ కు సంబంధించి అన్నిస్థాయిల్లో అధికారులు ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తూ జాప్యం లేకుండా ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు.మిల్లర్లు ప్రభుత్వం సూచించిన విధంగా జాప్యం లేకుండా సీఎంఆర్ ధాన్యాన్ని ఇవ్వాలన్నారు.ట్రక్ షీట్ తో పాటు, ఎఫ్ ఏ క్యూ రిపోర్టు కచ్చితంగా ఉండేలా ఏఈఓ లు చూడాలని వ్యవసాయ శాఖ అధికారు లను ఆదేశించారు.ట్రక్ షీట్ తెప్పించుకొని సాధ్య మైనంత త్వరగా ట్యాబ్ లో అప్లోడ్ చేయాలని ఈ విషయంలో ఎవరు ఆలస్యం చేయొద్దన్నారు.తాలు విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం రవాణాకు సంబంధిం చిన సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. మిల్లర్లు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,తక్కువ ధరకు కొనుగోలు చేసినట్లు దృష్టికి వస్తే చర్యలు తీసుకుం టామని తెలిపారు.దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉండాలని, రైతు లకు ఇబ్బందులు తలెత్తకుండా నీడ, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద టార్పాలిన్లను రెడీగా ఉంచాలని మార్కె టింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమా వేశంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడి శ్రీ కాంత్, సివిల్ సప్లై డిఎం నాగేశ్వరరావు, డీసివో, కిరణ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతి నిధులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ టీచర్లకు సన్మానం



నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ కళా దినోత్సవ కార్యక్రమాన్ని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం మహాత్మ జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం ప్రిన్సిపాల్ బి. వెంకటప్పయ్య అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన వివిధ కళాఖండాలను క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, పెంచికల్ దిన్నె హెచ్ఎం ఎల్. శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు డ్రాయింగ్ చేసిన కళాఖండాలు బాగున్నాయని, విద్యార్థుల్లో అంతర్గత సామర్థ్యాలు సృజనాత్మకత డ్రాయింగ్ చేయడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరుగుతాయని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డ్రాయింగ్ టీచర్ ఓం ప్రకాష్ ను, జడ్పీహెచ్ఎస్ నేరేడుచర్ల డ్రాయింగ్ టీచర్ పి.నగేష్ ను క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ డ్రాయింగ్ పోటీలలో 50 మంది డ్రాయింగ్ చేసిన వివిధ కళాఖండాలలో ఆరుగురు విద్యార్థులను విజేతలుగా సెలెక్ట్ చేసి క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులను బహుకరించారు. విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారాయణ రెడ్డి, క్లబ్ సభ్యుడు ఎం. రవీందర్ రెడ్డి, పాఠశాల ఏటీపీ బి ఉపేందర్ రావు, ఉపాధ్యాయులు నాగరాజు, సాయికుమార్, ఖాసీం, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి అడిషనల్ కలెక్టర్



తుంగతుర్తి ఏప్రిల్ 15 ( జనంసాక్షి)
వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ లతా అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడారు. రైతులు ఎండిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని బయటి వ్యక్తులకు అమ్మవద్దని, రైతు తెచ్చిన ప్రతి ధాన్యం గింజ తో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు.హమాలీలను, కాంటాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు నిర్వాహకుల తప్పిదాలతో కృత్రిమ సమస్యలను సృష్టించొద్దని అన్నారు.ధాన్యంలో తేమ శాతం లేకుండా చూసుకోవాలని, ధాన్యం నాణ్యంగా ఉండే విధంగా రైతులు చూసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుభ్రపరిచే యంత్రం ( ప్యాడి క్లీనర్ )అందుబాటులో ఉండాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంటా సి సి గడ్డం గిరి, రైతులు ఐకెపి నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## చెట్ల కొమ్మలను తొలగించుటకై విద్యుత్ సరఫరా నిలిపివేత

చింతలపాలెం (జనంసాక్షి)
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం,వజినేపల్లి గ్రామం మరియు బుగ్గమదవరం గ్రామ పరిధిలోని విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు 16/04/2024 తేదీ నా ఉదయం 6 గంటల నుండి 10 గంటల 30 నిమిషాలు వరకు లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుట కొరకు విద్యుత్ సరఫరాలో అంతరాయము కలుగును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించ గలరని చింతలపాలెం మండల విద్యుత్ శాఖ ఏఈ కోరారు.

# రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## డీ ఏ వో శ్రీధర్ రెడ్డి

దాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



పెన్ పహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి):
బీ రైతులు దళారీల బారిన పడకుండా దాన్యాన్ని ఐ కె పీ కేంద్రాల్లోనే అమ్ముకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జి. శ్రీధర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని సింగారెడ్డి పాలెం ,అనంతారం పి ఏ సి ఎస్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ,రైతులు తమ ధాన్యం తీసుకు వచ్చేటప్పుడు తాలు లేకుండా, తేమ 17% ఉండే విధంగా, మట్టి పెళ్ళలు, బెరుకులు లేకుండా మంచి ధాన్యాన్ని తీసుకొచ్చినట్లయితే గ్రేడ్ A ధాన్యానికి rs2203/- , మరియు కామన్ గ్రేడ్ rs2183/- పొందవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి కృష్ణ సందీప్ ,ఏఈఓ మనోజ్, సుష్మ ,పిఏసిఎస్ సీఈవో సైదులు, ఐకెపి సంఘ బంధం లీడర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు నాణ్యతగా ఉండాలి .డి ఈ వో

పెన్ పహాడ్ ఏప్రిల్ 15జనంసాక్షి) బీఅమ్మ ఆదర్శ పాఠశాలలో చేస్తున్న పనులు నాణ్యతగా ఉండే విధంగా చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి కే అశోక్ అన్నారు. సోమవారం మండలంలోని దుబ్బ తండ , జడ్పిహెచ్ఎస్ అనంతారం పాఠశాలలను సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

పాఠశాలలో పనులు నాణ్యతగా చేయాలని, మంచినీటి సౌకర్యం, టాయిలెట్ల రిపేరు, కరెంటు సౌకర్యము ఇంజనీర్ ఇచ్చిన సూచనల ప్రకారం పనులు చేయించాలని ,అలాగే జెడ్ పి హెచ్ ఎస్ అనంతారం లో టాయిలెట్లకు అమర్చిన డోర్లు, నల్లాలు ,మోటార్ పైపులైను పరిశీలించారు. అనంతరం పెన్ పహాడ్ జడ్ పి ఎచ్ స్ లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, ప్రతి ఓటరు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఎంఈఓ నకరకంటి రవి, ప్రధానోపాధ్యాయులుజమాల్షరీఫ్,శ్రీదేవి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ “పార్లమెంటరీ సన్నాహక సమావేశం విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 15
నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ దేవరకొండ నియోజకవర్గం పరిధిలో మంగళవారం పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించబడుతుందని దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత రవీంద్ర కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి వస్తున్నారని తెలిపారు. కావున మన నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీపీలు,జడ్పీటీసీలు, పి ఎస్ సి ఎస్ చైర్మన్లు,మాజీ రైతు బంధు అధ్యక్షులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,కౌన్సిలర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు అధ్యక్షులు,ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, రైతులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా మిత్రులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




## పార్లమెంట్ ఎలక్షన్లో బిజెపిని అభ్యర్థిని గెలిపించండి

నల్గొండటౌన్, ఏప్రిల్ 15(జనంసాక్షి)
బిజెపి జిల్లా కార్యాలయంలో యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దుబ్బాక సాయి ఆధ్వర్యంలో పార్లమెంటు ఎలక్షన్లో బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి ప్రచారం చేస్తూ బూతు స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ యువత ముందుండి నడిపించాలి,కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఢిల్లీలో నరేంద్ర మోడీని నల్లగొండలో శానంపూడి సైదిరెడ్డిని గెలిపించే దిశగా పనిచేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ బిజెపి పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి ప్రధాన కార్యదర్శి గాలి శ్రీను,యువ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శులు నాంపల్లి అయ్యప్ప,భరత్ ఉప్పు తల రాఘు, ఉపాధ్యక్షులు గోపిరెడ్డి, వర్షిత్,లింగస్వామి కంకణాల సోమేశ్ రెడ్డి,కార్యదర్శులు వంశీ, వేణుగోపాల్,కట్టకుంట్ల శ్రీను, అధికార ప్రతినిధి సాయికుమార్ వరికుప్పల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో జింకకు గాయాలు

**కాళ్లకు తీవ్ర గాయాలు**

**మర్రిగూడ పశు వైద్యశాలకు తరలింపు**

**వైద్యం అందక మృతి చెందిందా? మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనుమానాలు?**



మర్రిగూడ, ఏప్రిల్ 15, జనంసాక్షి: మర్రిగూడ మండలంలోని దామర భీమనపల్లి గ్రామంలో కుక్కల దాడిలో జింక గాయపడిన సంఘటన జరిగినది, అటుగా వెళుతున్న ఉపాధిహామీ కూలీలు చూసి కుక్కలను తరిమి వేసి గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా గ్రామస్తులు ఆటోలో మర్రిగూడ పశు వైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సేవలు అందించారు, సంఘటన స్థలానికి చేరుకున్న బీట్ ఆఫీసర్ నవీన్ జింక మృతి చెందినట్లు తెలిపారు, గ్రామస్తులు మాత్రం జింకకు కాలికి మాత్రమే గాయమైంది గాని జింక ఆరోగ్యంగా ఉంది మరి ఎలా చనిపోయిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు, నిజంగానే చనిపోయిందా? మరి ఏమైనా ఇతర కారణాలు ఉన్నాయని బీట్ ఆఫీసర్ నవీన్ వివరాలు అడుగగా జింక చనిపోయిందని, కమ్మగూడలోని బొగ్గుబట్టి వద్ద కాల్చివేసినట్లు తెలిపారు.

### ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి..

**శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహా ప్రతిష్ట, ధ్వజస్తంభ పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**



దేవరకొండ ఏప్రిల్ 15 జనంసాక్షి : డిండి (గుండ్లపల్లి) మండలంలోని టీ – గౌరారం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి విగ్రహా ప్రతిష్టపన, యంత్ర ప్రతిష్టాపన, ధ్వజ స్తంభ ప్రతిష్ట పూజ కార్యక్రమంలో దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వామి వారిని దర్శించుకొని, వేద పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ యువకులు ఎమ్మెల్యేకి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందిస్తుందని, ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలు ఆటంకాలు లేకుండా కొనసాగాలని మనసారా ప్రార్థించినట్లు తెలిపారు. మరియు ఆలయంలో మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు,మండల పార్టీ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, పెద్ద అడిశర్లపల్లి జడ్పిటిసి శోభ – ఏవి రెడ్డి,మండల ఎంపీపీ దూదిపాల రేఖ – శ్రీధర్ రెడ్డి,నల్గొండ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,చింతపల్లి మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణ్,ఎరుకల వెంకటయ్య గౌడ్,వడ్లపల్లి నర్సి రెడ్డి,దామోధర్ రావు,వీరేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రావు,ఎంపిటిసి శ్రీలత, కాంగ్రెస్ మండల అధ్యక్షుల జంగా గిరీష్ యాదవ్, శశిందర్ రెడ్డి,ఆంజనేయులు, దామోధర్ రెడ్డి, శుభాష్,తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ విజ్ఞాన మందిరం పాఠశాల 2010-2011 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





ఆత్మకూర్ (ఎం)ఏప్రిల్ 15 (జనంసాక్షి)
మండల కేంద్రంలో పీఎస్ గార్డెన్ లో పూర్వ విద్యార్థులు ఐనటువంటి బాలాజీ విజ్ఞాన మందిరం పాఠశాల 2010 2011 బ్యాచ్ పదవ తరగతి మిత్రులు పూర్వ విద్యార్థులు సమేళనం జరుపుకున్నారు అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ మధురమైనది స్నేహబంధం మరపురానిది స్నేహబంధం సృష్టిలో అన్నిటినీ మించి అందరిని అలరించే బంధం మనుషులు వీడి దశాబ్దం గడిచింది మనసులు అప్పుడప్పుడు కలుసుకున్నా కానీ మనుషులు కలవాలని కలపాలని కోరిన వేదిక ఆత్మీయ సమ్మేళన వేదిక స్నేహితుల కొలువు ఎన్నెన్నోజ్ఞాపకాలు ఎన్నెన్నో సంతోషాలు ఎన్నెన్నో సరదాలు చేసిన చిలిపి పనులు కలబడిన కలహాలు వాదనలు తగాదాలు స్నేహం లో మాములే కలసిన హృదయాలతో ఆత్మీయ కలయికలు కలకాలం మరచిపోని ఎన్నెన్నో తీపిగుర్తులు ఎదనిండా పరవాలని ఆప్యాయతలు పంచాలని అభిమానాలు చాటాలని ఏర్పరచుకున్న అభినివేశమే నేటి ఈ సమావేశం ఈ దశాబ్దం లో ఎవరెవరి జీవితాలలో ఎన్నెన్నో మలపులు ఎన్నెన్నో సంఘటనలు అవి సంతోషాలైన ఆనందాలైనా ఆపదలైనా విషాదలైనా అన్నీమరచి అన్ని విడచి ఆనందంతో అందరిని కలిసి మనసు విప్పి మాట్లాడుకొని సంపూర్ణంగా నింపుకొని ఎదనిండా సంతోషాలు నవ్వుతూ తుళ్ళుతూ కేరింతలతో కాలం గడపాలని ఎవ్వరు ఏ స్తితిలో ఉన్నా ఎవ్వరు ఏ గమ్యం చేరిన కలిమిలోనైనా లేమిలోనైనా కలకాలం కలిసుందామని ఒకరికొకరు చెప్పుకునే రోజు ఈ రోజు ఇదే ఇదే పూర్వ విద్యార్థులు సమ్మేళనం అని అన్నారు చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేస్తూ గడిపారు ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 25 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

**- అసిస్టెంట్ సబ్ కో-ఆర్డినేటర్ సిహెచ్ శివకుమార్**



హుజూర్ నగర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి) :
ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.సి, ఇంటర్ వార్షిక పరీక్షలు, ఈనెల 25 నుంచి ప్రారంభమవుతాయని ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ సబ్ కోఆర్డినేటర్ సిహెచ్ శివకుమార్ తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే2వ తారీఖు వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా ఒక సెషన్ , మధ్యాహ్నం 2:30, గంటల నుంచి సాయంత్రం 5:30 దాకా మరో సెషన్ ఉంటుందన్నారు.

## ధ్వజస్తంభానికి వైభవంగా గ్రామోత్సవం



నేరేడుచర్ల (జనంసాక్షి):
పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం లో ప్రతిష్టించే ధ్వజస్తంభానికి సోమవారం అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయ సమీపంలో దాతల సహకారంతో సుమారు రూ 2 కోట్లతో నిర్మించిన కోదండ రామాలయంలో ఈనెల 19,20,21 తేదీలలో ఆలయ విగ్రహా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహొత్సవాలు నిర్వహించనున్నారు.ఈ నేపద్యంలో వరంగల్ పట్టణం పైడిపల్లి లో తయారు చేయించిన రాతి శిలా ధ్వజస్తంభాన్ని పట్టణానికి తీసుకురాగా ఘన స్వాగతం పలికారు.అనంతరం నేరేడుచర్ల పట్టణంలోని ప్రధాన వీధులలో మేళ తాళాలతో, జై శ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ధాన్యం కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ ఆర్డిఓ శ్రీరాములు



చింతపల్లి ఏప్రిల్ 15 (జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆర్డిఓ శ్రీరాములు ఆకస్మికంగా తనిఖీ చేశారు.. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ.. రైతుల శ్రమ దళారులపాలవకుండా ప్రభుత్వం కేంద్రాల్లో కొనుగోలు చేసేలా చూడాలన్నారు.తేమశాతాన్ని కొలిచే కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు, సలహాలు ఇచ్చారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలన్నారు. తూకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వారి వెంట పిఎసిఎస్ సెక్రటరీ యం. రాజశేఖర్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది, రైతులు వున్నారు....





**అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ**

హుజూర్ నగర్, ఏప్రిల్ 15 (జనంసాక్షి): అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యం లో అంబేద్కర్ జయంతి రెండో రోజు తిలక్నగర్ లో ఉన్నటువంటి అంగన్వాడి స్కూల్లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు 15 మందికి యాపిల్స్, బ్రెడ్స్, అరటి పండ్లు, ఖర్జూర పండ్ల ప్యాకింగ్ అంబేద్కర్ అసోసి యేషన్ కమిటీ తరపున అందజేయడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు కోల్లపూడి యోహానన్ మాట్లాడుతూ తిలక్నగర్ లో అందరికీ ఆదర్శంగా ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహం నిర్మింపజేయడం జరిగింది. అప్పటి నుంచి తిలక్నగర్ పరిధిలో ఎవరు చనిపోయిన, ఏ ఆపద ఉన్న అంబేద్కర్ అసోసియేషన్ కమిటీ తరఫున ఎటువంటి సంధాలు, విరాళాలు అడగకుండా కేవలం స్వచ్ఛందంగా అంబేద్కర్ కమిటీ తరపున ప్రతి విషయంలో ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అంబేద్కర్ ఆశయాన్ని మాటల్లోనే కాకుండా ఆయన అడుగుజాడల్లో కూడా ప్రతి ఒక్కరూ ఆయనకు కీర్తి తెచ్చే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఇట్టిమల్ల రేణుక, కోల్లపూడి దయాకర్, కోలపూడి కళ్యాణ్, మామిడి ఇమ్మానుయేలు. కుడితొట్టి ఇర్మియ. కోలపూడి ఏసురత్నం. కోల్లపూడి డేవిడ్. ఆకుల రాము. మామిడి అశోక్. మామిడి బెంజిమెన్. కోల్లపూడి జాన్ వెస్లీ. మామిడి రాజేష్. కోల్లపూడి ఇస్సాక్. కోల్లపూడి షద్రక్. దగ్గుబాటి పేతురు. మామిడి ఇశ్రాయేలు. కుడితొట్టి అబ్రహం. మామిడి అనిల్. మనోజ్. బిట్టు. మహిళలు. ఆర్ది భారతమ్మ. కోల్లపూడి పద్మ. మామిడి నీలమ్మ. మామిడి కాంతమ్మ. మామిడి పద్మ. కోల్లపూడి జ్యోతి కుమారి. మామిడి కుమారి. కుడితొట్టి వినోద. కోల్లపూడి శ్రీవిద్య. కులుకులపల్లి సుబ్బు. జ్ఞానమ్మ. బయమ్మ. సురేఖ. జీవమ్మ పాల్గొన్నారు.

# అందుగుల వెంకటయ్య మృతి బాధాకరం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి ఏప్రిల్ 15 జనంసాక్షి : కొండమల్లేపల్లి మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు అందుగుల వెంకటయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు సోమవారం నాడు ఎమ్మెల్యే బాలు నాయక్ అందుగుల వెంకటయ్య నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ బలోపేతానికి స్వర్గీయ అందుగుల వెంకటయ్య చాలా కృషి చేశారని, ప్రపంచ రత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజు అయన మృతి చెందడం బాధాకరమన్నారు నియోజకవర్గ ప్రజలందరూ అంబేద్కర్ వెంకటయ్య అని పిలుచుకునే అయన ఈరోజు మన మధ్య లేకపోవడం విచారకరమన్నారు భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు వారివెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, సిరాజ్ ఖాన్, జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, ఏవి రెడ్డి, అంగిరేకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కిన్నెర హరికృష్ణ, కైసర్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, వస్కుల బక్కులు, అందుగుల లింగయ్య, రామావత్ లాలు నాయక్,రామావత్ రవి నాయక్ బచ్చనబోయిన అనిల్ యాదవ్ తదితరులు ఉన్నారు.





**శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): శ్రీరాముని దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మిడి సోమ నర్సయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ పంచ సూక్త సహిత మూల మంత్ర మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వేదాంత భజన మందిరంలో గత 75 సంవత్సరాలుగా శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా ఉంటాయని వేద పండితులు తెలపడం హర్షనీయమని, సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖ సంతోషాలతో తులతూగాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందుతుందని కొనియాడారు. శ్రీరామ నవమి నవరాత్రుల సందర్భంగా జరుగు అన్నప్రసాద కార్యక్రమానికి సంపూర్ణ అన్నదాతగా వ్యవహరించి 10 క్వింటాళ్ళ బియ్యం విరాళం ప్రకటించడంతో మందిర ప్రాంగణంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మందిర అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు, నకరికంటి రాజశేఖర్, కోశాధికారి సోమ అశోక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు మీలా వంశీ, సూర్యాపేట తాలూకా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బోనాల రవీందర్, కొత్త ఆంజనేయులు, పోతుగంటి నరసింహారావు, చల్లా అశ్విని కుమార్, గజ్జల జనార్దన్,జక్కుల గిరికుమార్, యామా శ్రీనివాసులు,వాసా కృష్ణ,సోమా సుమన్,షీలా శంకర్, మందిర అర్చకులు దరూరీ సింగరాచార్యులు, రాఘవాచార్యులు, రాచర్ల ప్రేమలత, నకరికంటి హైమావతి, సోమా శోభ, కొత్తూరు స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో నేటి నుండి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



**కొండమల్లేపల్లి ఏప్రిల్ 15 జనంసాక్షి :** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులపాటు శ్రీరామనవమి శుభ సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థాన ఆలయ కమిటీ మరియు శ్రీసీతారామచంద్రమౌళీశ్వర దేవాలయ రామాలయం కమిటీ ఆధ్వర్యంలో నేటి నుండి ఏప్రిల్ 16 నుంచి 18 వరకు ఘనంగా నిర్వహిస్తున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి జాతర ఏప్రిల్ 16.2024 మంగళవారం పూజ, హెూమా కార్యక్రమాలు, ఏప్రిల్ 17. 2024 బుధవారం రోజున శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి మహా పట్టాభిషేక కళ్యాణ వేడుకలు, తలంబ్రాలు, ఏప్రిల్ 18. 2024 గురువారం ఉదయం మంగళ వాయిద్యాలు కోలాట భజన బృందంచే పాత ఊరు అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి రథోత్సవం తేరు ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దైవ కృపకు పాత్రులు కాగలరని శ్రీరామనవమి ఉత్సవ కమిటీ వారు తెలిపారు మూడు రోజుల పాటు శ్రీ కోదండరామ స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుందని అన్నారు భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని రామాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పోలీసు భారీ బందోబస్తు నడుమ అంగరంగ వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు జరుపుతామన్నారు కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల యజమాన్యం, ఉద్యోగస్తులు పత్రికా, మీడియా ప్రతినిధులు శ్రీరామనవమి ఉత్సవ కమిటీ సభ్యులకు సహకరించాలని ప్రతి ఒక్కరూ దైవ భావంతో మోక్షం పొందాలన్నారు.

## మాజీ మంత్రి ఆర్డీఆర్ ను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నూతన కమిటీ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నూతనంగా ఎన్నికైన సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్ల అసోసియేషన్ కమిటీ సభ్యులు సోమవారం జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఆర్డీఆర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సూర్యాపేట తాలూకా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్, ఉపాధ్యక్షులు కక్కిరేణి చంద్రశేఖర్, కార్యదర్శి కొత్తా ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పోతుగంటి నరసింహారావు, కోశాధికారి చల్లా అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సహాయం



**ఆర్థిక సహాయం అందజేస్తున్న స్నేహితులు**

లిపెన్ పహాడ్ ఏప్రిల్ 15 (జనం సాక్షి) : మండల పరిధిలోని దుబ్బ తండా గ్రామానికి చెందిన ధారవత్ రవి గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై కాళ్లు అచేతన స్థితికి చేరుకోవడంతో తనతో పాటు 2002-2003 సంవత్సరంలో పదో తరగతి అభ్యసించిన తోటి స్నేహితులు మాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండమళ్ల నాగార్జున, పేరాల నాగరాజు, పేరం మస్తాన్, సోమవారం రవి, గృహాన్ని దర్శించి ఆయన యోగక్షేమాలు తెలుసుకొని ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనతో పాటు తన తోటి స్నేహితులు కూడా స్పందించి తమ స్నేహితుడు రవికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు, రవికి కుమారుడు కుమార్తె భార్య ఉన్నారని వారి భవిష్యత్తు నిమిత్తం వారికి అండగా ఉండేందుకు స్నేహితులంతా సహకరించాలని కోరారు.

## వలి భాష పేరున చలివేంద్రం ఏర్పాటు..



**వలిగొండ ఏప్రిల్ 15 జనంసాక్షి:** మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో వలి భాష పేరున ఆజాం కుటుంబ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వలిగొండ మండల బీసీ సంఘం అధ్యక్షులు సాయిని యాదగిరి సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ గ్రామాల ప్రజలు ప్రయాణికులు బాటసారుల సౌకర్యార్థం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బత్తిని బిక్షపతి గౌడ్ గంజి మహేష్ తిరుమలేష్ మచ్చగిరి గౌస్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : సంజయ్ దాస్ గౌడ్



చిట్యాల ఏప్రిల్ 15(జనం సాక్షి): ఒక్క సారి ఎంపిగా గెలిచి దేశం లోనే అత్యున్నత హాస్పిటల్ ఎయిమ్స్ ను భువనగిరి పార్లమెంటు బీబీనగర్ లో ఏర్పాటు చేయించిన ఘనత మాజీ ఎంపి, బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ది అని అలాంటి విజన్ ఉన్న నాయకుడిని మళ్ళీ ఓటు వేసి గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాడని సీనియర్ మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకుడు, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ చరవాణి ద్వారా కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో డాక్టర్ జేఏసీ ఛైర్మన్ గా ఉద్యమం లో కీలక పాత్ర పోషించారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన,కుట్రలు చేసి ప్రజలు దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని,భువనగిరి లో ఎంపి గా బూర నర్సయ్య గౌడ్ గెలుపును కోరుకుంటున్నారన్నారు. 'సంకల్ప పత్రం ' మోడీ గ్యారెంటీ ల ' పేరిట భారతీయ జనతా పార్టీ విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో దేశ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడం,పెద ప్రజల సంక్షేమం,దేశ భద్రత, రక్షణ కు పెద్ద పీట వేసిందన్నారు. 'వికసిత భారత్ ' ప్రధాని మోదీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బోడిగే అశోక్, నకిరేకల్ నియోజక వర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండల నరేష్ నకిరేకల్ నియోజక వర్గంలో వివిధ రంగాల ప్రముఖులు,బిజెపి కార్యకర్తలు, తెలంగాణ వాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు



చింతలపాలెం (జనంసాక్షి) : సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామానికి చెందిన చింతలపాలెం మండల యాదవ్ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు యలగల సైదేశ్వర రావు మరియు అనుచరులు యలగల శీను, ఇమ్మడి పుల్లయ్య,యలగల శ్రీను తదితరులు కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది,వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు చెన్నకేశి వెంకయ్య, చింతలపాలెం మండల సోషల్ మీడియా అధ్యక్షులు దొంగల కార్తీక్,గుండెబోయిన వెంకటేశ్వర్లు,మాజీ వార్డు సభ్యులు రేవూరి రాంబాబు,చింతిరాల రవీంద్ర,బారెడ్డి రామకృష్ణారెడ్డి,కుంటిగొర్ల సైదులు,గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పామాయిల్ సాగు పై రైతులకు అవగాహన



పినపాక, ఏప్రిల్ 15 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలోని ఈ బయ్యారం గ్రామంలో సోమవారం వ్యవసాయ శాఖ ఏడిఈ తాతారావు ఆధ్వర్యంలో పామాయిల్ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఈ మాట్లాడుతూ పామాయిల్ సాగు చేయాలని రైతులకు మంచి దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారి కొమరం లక్ష్మణరావు, ఏఈవో రమేష్ రైతులు గీద కొండారెడ్డి, గంద్రతి సమ్మయ్య, వెంకటేశ్వర రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిని ప్రశ్నించే ధైర్యం సిపిఎం పార్టీకే ఉంది : జిట్టా నగేష్



చిట్యాల ఏప్రిల్ 14 (జనంసాక్షి): పాలకుల అవినీతిని ప్రశ్నించే ధైర్యం వామపక్ష, కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు తప్ప,ఇతర రాజకీయ పార్టీలకు లేదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సోమవారం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ గెలుపు కోసం ప్రచార కార్యక్రమం ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పని చేసే సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ నెల 19 వ తేదీన భువనగిరి లో జరిగే జహంగీర్ నామినేషన్ కార్యక్రమంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలిట్బ్యూరో సభ్యురాలు బృందా కారత్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. చిట్యాల మండలం నుండి అధిక సంఖ్యలో నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల రూరల్ కార్యదర్శి అరూరి శ్రీను, మండల నాయకులు నెలికంటి నర్సింహా, మెట్టు నర్సింహా, అరూరి శంభయ్య , వివిధ ప్రజా సంఘాల నాయకులు సుర్కంటి బుచ్చిరెడ్డి, అరూరి నర్సింహా,ఊగుగు సత్తయ్య, పాపిరెడ్డి, రాంరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పాయం పరామర్శ..

**- మల్లేష్ పార్దివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం..**

బూర్గంపహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక కు చెందిన పుప్పాల మల్లేష్ మరణించిన విషయం తెలుసుకొన్న పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్దివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**- ఉపేందర్ పార్దివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం**

స్థానిక మండలం సారపాక తాల్లగొమ్మూరు కి చెందిన కర్రీ ఉపేందర్ మరణించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే పాయం సోమవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

**- శ్రీనివాస ప్రవీణ్ కుటుంబ సభ్యులని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం.**

స్థానిక మండలం సారపాక కు చెందిన ఉప్పెర్ల శ్రీనివాస ప్రవీణ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం సోమవారం వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలు వేసి నివాలులు అర్పించి వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంట లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## అంగన్వాడి పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి..

**- సిడిపిఓ కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ.**



బూర్గంపహాడ్ ఏప్రిల్ 15 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం అంగన్వాడి సిబ్బంది పెండింగ్ జీతం, సమ్మర్ హాలిడేస్, పెండింగ్ బిల్స్, ఇంటి అద్దెలు, గ్యాస్, తదితర బిల్స్, సమ్మె కాల వేతనం ఇవ్వాలని స్థానిక మండల ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయ సిబ్బందికి సోమవారం ఏఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పైన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సర్క్యులర్ ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, గత ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం టీచర్స్ కు 2 లక్షలు, హెల్పర్స్ కు 1లక్ష రూపాయలు, 60 సంవత్సరాలు దాటిన వారికి వి ఆర్ ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లికార్జున్, అసోసియేషన్ నాయకులు శ్రీలత, రమాదేవి, విజయలక్ష్మి, కరుణ, రమణ, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో గ్రాడ్యుయేషన్ డే

### ఒలంపియాడ్ లలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్..






ఖమ్మం, ఏప్రిల్ 15, (జనం సాక్షి): స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ఆందోత్సవాలతో గ్రాడ్యుయేషన్ డే జరిగింది. పాఠశాలలో చివరి తరగతి 5వ తరగతి విద్యాభ్యాసాన్ని పూర్తి చేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందించారు. నర్సరీ నుంచి మొదలుకొని గత 8 సంవత్సరాలుగా వివిధ అన్ని తరగతులు చదివి 5వ తరగతి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు పట్టాలు అందుకొని సంబురంగా గడిపారు. దీంతోపాటు వివిధ ఒలంపియాడ్ లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించామని తెలిపారు. ప్రతి ఏటా ఇన్స్పైర్ సైన్స్ ఎక్స్పో తో పాటు క్రీడలు, సాంస్కృతికం, పర్వదినాల నిర్వహణ, మహనీయుల జయంతోత్సవాలు, సాంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించే ఉత్సవాలు , స్కూల్ డే ల నిర్వహణ తదితర అన్ని అంశాలలో విద్యార్థులను చదువుల్లో ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమకు వెన్నుదన్నుగా నిలిచి అనునిత్యం ప్రోత్సహించడం మధురానుభూతిని కలిగిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



తల్లాడ ఏప్రిల్ 15(జనం సాక్షి)
దేశవ్యాప్తంగా త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు అవకాశం లేదని ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అన్ని సామాజిక వర్గాల ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు తన వంతు కృషి చేస్తానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమై స్పష్టం చేశారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ చేసే అభ్యర్థికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సోమవారం తల్లాడ మండల పరిధిలోని మన్సూర్ తండా, రంగం బంజర, తదితర గ్రామాలలో చెరువులు పంట కాలువ ల్లలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎమ్మెల్యే మట్టా రాగమయి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్సూర్ తండా మాజీ ఉపసర్పంచ్ , జోహార్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు బాల నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పనుల ప్రదేశాన్ని సందర్శించి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ . ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కూలీలు చేపట్టిన పనులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ అధికారులకు సూచించారు. కూలీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.గ్రామాల్లో ప్రజలకు సంబంధించి సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, త్రాగునీటి కోసం చేతి బోర్లు ఏర్పాటు, గ్రామాల్లోని పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పన, అదనపు తరగతి గదులు ,కాంపౌండ్ వాల్ నిర్మాణం ,మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, ఇందిరమ్మ గృహాల మంజూరు, అర్హులైన ప్రతి మహిళకు ?2,500 చెల్లింపు, ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 12,000 ఎకౌంట్లో జమ, తదితర , అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కోసం నిధుల మంజూరు చేయించి,ప్రజాసమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు విషయంలో రాజకీయాలకతీతంగా పారదర్శకంగా , అర్హులైన ప్రతి ఒక్కరికి. అందించేం దుకు చర్యలు చేపడతానని స్పష్టం చేశారు.దేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యే విధంగా చర్యలు చేపడతామని , ప్రతి సంవత్సరం మహిళలకు వారి అకౌంట్లో లక్ష రూపాయలు వేయటం జరుగుతుందని తెలిపారు.. ఈ సందర్భంగా మన్సూర్ తండా. గ్రామ పంచాయితీమాజీ ఉపసర్పంచ్ గుగులోత్ బాల నాయక్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు ఎమ్మెల్యే మట్టా రాగమయిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ నాయకులు కాపా సుధాకర్,దగ్గుల రఘుపతి రెడ్డి , పగడాల లచ్చిరెడ్డి, దేవరపల్లి శ్రీను, గూగులోతు బాల నాయక్ యువజన నాయకులు కటికి కిరణ్, తదితరులతో పాటు ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రయాణికులు బాటసారులకు మజ్జిగ పంపిణీ చేయటం అభినందనీయం..



కల్లూరు ఏప్రిల్ 15(జనం సాక్షి)
. వేసవిలో మండుతున్న ఎండలు ,అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాతల సహకారంతో ప్రయాణికులు బాటసారు లకు మజ్జిగ, స్వచ్ఛమైన మంచినీరు అందించటం అభినందనీయమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమై స్పష్టం చేశారు. కల్లూరు పట్టణంలోని చంద్రుపట్ల రోడ్డులో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్ ఆశీస్సులతోమట్టా యువసేన ఆధ్వర్యంలో ఇటీవల చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా తమ వంతు కర్తవ్యం గా పలువురు దాతలు అందించిన ఆర్థిక సహకారంతో ఉచిత మజ్జిగ , స్వచ్ఛమైన చల్లనిమంచినీరు పంపిణీ కార్యక్రమాన్ని పది రోజులుగా ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సోమవారం కల్లూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి తన మాతృమూర్తి భాగం నారాయణమ్మ జ్ఞాపకార్థంగా 50 లీటర్ల మజ్జిగను వితరణగా అందజేశారు. ఇదే తరుణంలో తల్లాడ మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించి తిరుగు ప్రయాణంలోసత్తుపల్లి వెళుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆహ్వానం మేరకు.కల్లూరు లో చలివేంద్రం వద్ద ఏర్పాటుచేసిన ఉచిత మజ్జిగ మంచినీటి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రయాణికులకు, వ్యవసాయ కూలీలకు బాటసారులకు ఉచిత మజ్జిగను పంపిణీ చేశారు. వేసవిలో ప్రజలకు చల్లని మంచినీరు , మజ్జిగ పంపిణీ కి సహకారం అందిస్తున్న దాతలను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,పసుమర్తి చందరావు , బొల్లం రామారావు,గుమ్మడిదల ప్రవీణ్, బొల్లం ఉపేందర్ ,బొడ్డు తిరుపతిరావు, యాస శ్రీకాంత్,. బైర్రకాంతారావు, మేకలసాంబశివరావు, పసుపులేటి శ్రీనివాస రావు.జొనబోయిన గోపాలరావు , దేవరపల్లి వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు

ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 15(జనంసాక్షి)
జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు ఉభయ ఖమ్మం జిల్లాల త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ ప్రత్యేక అధికారి, ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ తెలిపారు. సోమవారం ప్రభుత్వ కార్యదర్శి నగరపాలక సంస్థ పరిధిలోని దానవాయిగూడెం ఫిల్టర్ బ్రెడ్ వద్ద నీటి నిల్వను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాలేరు జలాశయం నుంచి విడుదల చేసిన నీటిని త్రాగునీటి అవసరాల మేరకు వాడుకోవాలన్నారు. నీటిని వృధా కానివ్వకుండా చెక్ డ్యాం లో ఉన్న నీటిని సద్వినియోగపరచుకుంటూ నీటి కొరత ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులతో ఆయన తెలిపారు. దానవాయిగూడెం చెక్ డ్యాం కి వచ్చిన నీటిని నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల ప్రజల అవసరాలకు అనుగుణంగా షెడ్యూల్ ప్రకారం ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం రామన్నపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మౌళిక సదుపాయాలకల్పనను ఆయన పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి వారి స్కూల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతినగర్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా వసతుల కల్పన గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లకారం ట్యాంక్ బండ్ వెళ్లి ఎస్ఎస్ ట్యాంక్ లో నీటి నిల్వను పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్ కుమార్, మునిసిపల్ ఈఈ కృష్ణ లాల్, అధికారులు తదితరులు వున్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పై అవగాహన

కల్లూరు ఏప్రిల్,15(జనం సాక్షి)
వేసవిలో ఓడగాలులు అధిక ఉష్ణోగ్రతల వలన వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల పరిధిలోని లక్ష్మా తండా గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్. నవ్యకాంత్ ఆదేశాలమేరకు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ సూపర్వైజర్ రామారావు మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు గురించి వివరించి వడ దెబ్బ తగిలిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించినారు. రైతులు కూలీలు పనుల నిమిత్తం బయటకు వెళ్లేటప్పుడు నెత్తికి టోపీ లేదా గొడుగు ధరించాలని, వెంట తగినన్ని తాగునీరు తీసుకువెళ్లాలని, సూచించారు. ఎండకు శరీరంలో ఉన్న నీరు చెమట రూపంలో బయటకు.వెళుతుందని,చెమట ద్వారా ఖనిజ లవణాలు కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.ఉప్పు పంచదార కలిపిన నీరు, కొబ్బరి నీరు,ఓ ఆర్ ఎస్ ద్రావణం మొదలగునవి తీసుకోవడం ద్వారా వడదెబ్బ తగలకుండా నివారించవచ్చని, అవగాహన కల్పించారు. వివిధ రకాల పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఉదయం 11 గంటల లోపు , సాయంత్రం నాలుగు గంటల తర్వాత వెళ్లాలని, తెలియజేశారు. వడదెబ్బ లక్షణాలు జ్వరము, వాంతులు విరోచనాలు, దాహం వేయడం, మొదలగు లక్షణాలు కనిపించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, పద్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరీష్ కూలీలు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ

### ప్రారంభించిన డిపో మేనేజర్ రాజలక్ష్మి.

సత్తుపల్లి ఏప్రిల్ 15 (జనం సాక్షి)
సత్తుపల్లి బస్టాండ్ లో బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి సోమవారం ప్రారంభించారు. వేసవికాలంలో ప్రయాణికులు భానుడి భగభగలనుండి కాపాడుకునేందుకు బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం హర్షించదగిన విషయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రయాణికులకు వేసవిలో మంచినీటి ని అందించడమే కాకుండా దాతలు సహకారంతో ప్రతిరోజు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడానికి ముందుకు వచ్చిన ఆటో యూనియన్ నాయకులను ఆమె సందర్భంగా అభినందించారు. మంచి మనసుతో వేసవిలో ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న దాతలకు ఆమె అభినందనలు తెలిపారు. మొదటి రోజు ఆర్మీ ఫౌండేషన్ అధినేత పేద ప్రజలకు అండగా ఉండే వ్యక్తి ఇనపనూరి రాధాకృష్ణ 400 మంది ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం పట్ల డిపో మేనేజర్ ప్రత్యేకంగా రాధాకృష్ణను అభినందించారు. మంచి మనసు కలిగిన రాధాకృష్ణ అభినందనీయుడని ఆమె సందర్భంగా అన్నారు. ప్రతిరోజు దాతల సహకారంతో బస్టాండ్ అడ్డాలో మజ్జిగను పంపిణీ చేస్తామని ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ ఫౌండేషన్ ఈనపనూరి రాధాకృష్ణ, ఆటో యూనియన్ అధ్యక్షులు ఆంబోజు శ్రీనివాసరావు, ఎస్కే గుమ్ షావలి, నందిపాటి రవి, కే సాంబ, పి సుధాకర్, ఆర్టీసీ టిఐ సుబ్బారావు, ఎస్కే పాషా, విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల హక్కులకై పోరాడుదాం..

## రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య

రఘునాథపాలెం ఏప్రిల్ 15 (జనంసాక్షి)
మండలం రాంక్య తండా గ్రామం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ప్రతి ఒక్కరు హక్కులకై పోరాడాలని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) అనుబంధ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్) తెలంగాణ రాష్ట్ర నాయకుడు బందెల వెంకయ్య, (ఏ.ఐ.పీ.కే.ఎం.ఎస్ )ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మి డి హనుమంతరావు ఉపాధి హామీ కూలీల సమస్యలపై జరిగిన జనరల్ బాడీ లో అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని. ఈ వేసవికాలంలో మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలని. మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు. నిమ్మరసం. మెడికల్ కిట్లు. పని ప్రదేశంలో టెంట్లు వేసి పని చేయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని. దూర ప్రాంతాలకు పనికి వెళ్తే రవాణా ఖర్చులు భరించాలని. పనిలో గాయపడ్డ వాళ్లకు వైద్య ఖర్చులు రోజువారి మాస్టర్లు వేయాలని. 100 నుండి 200 రోజులు ప్రతి ఒక్కరికి పని దినాలు కల్పించాలని. ప్రమాదంలో గాయపడిన ,మరణించిన వారి కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని. కుటుంబా లో ఒకరికి ఉద్యోగ. లైఫ్ ఇన్సూరెన్స్ అవకాశాలు కల్పించాలని. కొలతలు లేకుండా వేతనం చెల్లించాలని. పెండింగ్ లో ఉన్న కూలీ వేతనాలు చెల్లించాలని. చిన్నపిల్లలకు హాయాలను నియమించాలని . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగులను మోసం చేశాడని మళ్లీ అధికారంలోకి రావడానికి బిజెపి ప్రభుత్వం




తప్పుడు పద్ధతులు అనుసరిస్తుందని వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి లౌకిక పార్టీలను ఓట్లేయాలని. ఉపాధి హామీ కూలీలకు పెంచిన వేతనం తక్షణ మే అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పై సమస్యలు మొత్తం పరిష్కారం కావాలంటే ఉపాధి హక్కుల కోసం పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం డివిజన్ కార్యదర్శి కే లోతు పాపారావు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ 3000 వందల మందితో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్ సింగ్. ధరావత్ లక్ష్మణ్. జాటోత్ హోలియా. గుగులోతు మూర్తి. ధరావత్ హోలియా. మాజీ ఎంపీపీ మాలోత్ శాంత. మాజీ సర్పంచ్ ధరావత్ హమాలి. కే లోతు సక్రు. దేవ. గుగులోతు శ్రీను. జాటోత్ మంగీలాల్. బోడానంద. జాటోత్ మహేష్. రాందాస్. ధరావత్ బాబు. జాటోత్ హోలియా. తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులను రద్దు చేయాలి : ప్రగతిశీల మహిళా సంఘం వినతిపత్రం

ఖమ్మం అర్బన్,ఎప్రిల్15(జనంసాక్షి)
సోమవారం ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎక్స్చేంజి సూపరడెంట్ కి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ శిరోమణి పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గ్రామాలలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి వీటివలన తాగుడుకు బానిసై యువకులు తమ నిండు ప్రాణాలను కోల్పోతున్నారు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు వీటికి తోడుగా డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పానీయాలకు అలవాటు పడి అనేక కుటుంబాలు బజారున పడుతున్నాయి అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను రద్దు చేస్తానని వాగ్దానం చేశారు కానీ ఈనాటి వరకు అమలకు నోచుకోలేదు ప్రభుత్వం మద్యాన్ని కేవలం ఆదాయ వనరులుగా మాత్రమే చూస్తుంది జిల్లాలో మంచినీటి బడులు ఆస్పటల్ లేని ఊరులో ఉన్నాయి కానీ బెల్టు షాపు లేని ఊరు మాత్రం లేదు కుటుంబాలను నాశనం చేసే



మాయదారి బెల్ట్ షాపులను తక్షణమే రద్దు చేసి ప్రజల ఆరోగ్యాలను కుటుంబాలను కాపాడాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షురాలు టీ ఝాన్సీ జిల్లా సహాయ కార్యదర్శి శోభ నగర నాయకులు జక్కుల వనిత బేగం తదితరులు పాల్గొన్నారు..

# సీతారామ కళ్యాణము ప్రత్యక్ష ప్రసారం అనుమతించాలి

### ఎన్నికల కమీషన్ కు ఆమ్ఆద్మీపార్టీ వినతి..

ప్రతీక గా భద్రాచలం రామాలయం నిలుస్తుందని అన్నారు.అయోధ్య రాముడిని తలంబ్రాలు పేరుతో కేంద్ర ప్రభుత్వం ఊరూరా రాజకీయ ప్రచారం జరుపుకున్న బిజేపి పార్టీ, భద్రాచలం రాముడికి జరుగుతున్న అన్యాయం పై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు.రాముడనే బావన అయోధ్యలో ఒకవిధంగా, భద్రాచలం లో మరో విదంగా ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు.సకల వర్ణాలు కొలుచుకునే భద్రాద్రి సీతారాముల కళ్యాణం గత అరవై ఏళ్ళుగా ప్రభుత్వ రేడియో,టీవిలో ద్వారా ప్రత్యక్ష ప్రసారం జరుగుతుంది.కనుక కేంద్ర ఎన్నికల సంఘం భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని కనులవిందుగా జరిగే భద్రాచలం సీతారామ కళ్యాణము ప్రత్యక్ష ప్రసారం కు అనుమతి ఇవ్వాలని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ కోరుతుంది.

# మతోన్మాద బీజేపీ ని ఓడించాలి : మాచర్ల భారతి


పెనుబల్లి, ఏప్రిల్ 15(జనం సాక్షి )
దేశం లో మతోన్మాద బీజేపీ ని అవకాశవాద శక్తులను ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి అన్నారు, సోమవారం పెనుబల్లిలోచలమాల సూర్యనారాయణ భవనములో కడెం సత్యం అధ్యక్షతనజరిగిన సమావేశంలో ఆమె




మాట్లాడుతూ త్యాగాల కోట భువనగిరి లో ఎర్రజెండా ఎగురవేయాలని,దీని కోసం కార్యకర్తలు కృషిచేయాలని అన్నారు ,కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదనిఅన్నారు,రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ చేయాలనీ చూసిందనిఅన్నారు,దీనికి వ్యతిరేకం గా రైతులు ఏడాది పాటు పోరాటం తో చట్టాలను వెనక్కి తీసుకుందని తెలిపారు,ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు,రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ ప్రభుత్వం చూస్తుందని, దేశం లో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలనిఅన్నారు ,ప్రజలు ఈ పోరాటం లో భాగస్వామ్యం కావాలనికోరారు, తెలంగాణ లో బీజేపీ మతోన్మాద వాతావరణాన్ని సృష్టించటానికి ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు, బీజేపీ రాష్ట్రము లో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదనే లక్ష్యం తో ముందుకు వెళ్తున్నాంఅని అన్నారు,ఈ సమావేశం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, మండల కమిటీ సభ్యులు కండె సత్యం,నరసింహారావు, గుడిమెట్ల బాబు,భూక్యా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.







# కనుమరుగవుతున్న సంస్కృతి సంప్రదాయాలు..

భాధ్యతగా నడుచుకుంటారు.బంధాలకు విలువ ఇస్తారు. ఇవాళ ఒంటరి తనం కోరుకుంటున్నారు జంటలయ్యాక విడిపోతున్నారు. నేను చెప్పిందే కరెక్ట్ అనే భావనలో బ్రతుకుతూ... ఇంకా ఏదో కావాలనే భ్రమలో జీవిస్తూ... వెనుతిరిగి చూస్తే కాలం వయస్సును గుర్తు చేస్తుంది. ఏమి సాధించలేదని నిస్సహాయ స్థితిలో ఉన్నామని చివరగా తెలుసుకుంటారు.

**పండుగలు:**
భారతదేశంలో విభిన్న మతాలవారు జీవిస్తున్నారు. ప్రతి పండుగ ఒక ప్రత్యేకతను చాటుకుంటోంది. ముస్లింలు ఈద్, క్రైస్తవులు క్రిస్మస్, గుడ్ ఫ్రైడే, సిక్కులు బైసాఖి, హిందువులు దసరా, దీపావళి, సంక్రాంతి, జైనులు మహావీర్ జయంతి ఇలా ఎవరికివారు ఎంతో భక్తితో ఇష్టంగా పవిత్రంగా జరుపుకుంటారు. పండుగ పరమార్థం కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి సంతోషంగా గడపడం అలా ఊరంతా ఒక ఉత్సవంగా మారిపోతుంది. ఆచార వ్యవహారాల్లో లోటు లేకుండా సంబరాలు చేసుకునే పర్వదినం మన పండుగలు. ప్రతి పండుగ వెనుక బాధలు, ఆంతర్యాలు, ఒక ధర్మాన్ని, ఒక నీతిని, ఒక విజయాన్ని అవి చాటి చెబుతాయి. భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలుస్తాయి. ఈ కాలంలో పండుగ అంటే కొత్త బట్టలు ధరించి నచ్చినవి బయటకు వెళ్ళి తినడం చేస్తుంటారు.వారి పిల్లలకు ఏమి ఇస్తున్నాము అన్నదే లేకుండా పోతుంది.

**ఆలయాలు:**
ప్రతి దేవాలయం మానవ జీవితంతో ముడిపడి ఉండేలా నిర్మిస్తారు. గుడి పైన చెక్కిన శిల్పాలు శాస్త్రీయంగా సృష్టి మూల కారకంగా ఆధ్యాత్మిక విద్యను అందిస్తూ వేదాలు గ్రంథాలు లిఖించి వాటి భావాలను వ్యక్తపరిచే విధంగా ఉంటాయి. ఎదిగే కొద్దీ ఒదిగి ఉండాలని భావన ఉన్నదాంట్లోనే దానం చేయాలని దాతృత్వం బుద్ధి శుద్ధి సేవ అభ్యాసం మనస్సును తేలిక చేసే నిలయాలే దేవాలయాలు కోరికలు అదుపులో మనస్సు నిలకడగా మంచి చెడులను గుర్తించేలా సేవే ఉత్తమ మార్గమని చెప్పే పవిత్రమైన చోటు మన ఆలయాలు.

**నృత్యాలు, సంగీతం:**
భారతీయ పురాణాల ఆధారంగా ఆధ్యాత్మిక కేంద్రంగా శాస్త్రీయ సంగీతం, నాట్యం ,జానపదం మానవ జీవన శైలిలో ఆయువు, ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పెంచే విధంగా ఉండేవి సంగీతం మనస్సు తేలిక చేస్తూ ప్రశాంతతనిస్తుంది. నాట్యం శరీర అవయవాల కదలికతో ఒక వ్యాయామం అదే ఆరోగ్యం జానపద నృత్యాలు పాటలు మన జీవన విధానాన్ని దగ్గరగా చూపిస్తుంది. ఇవన్నీ మనలో ఐక్యంగా ఉండి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా ఆచరణ యోగ్యంగా ఎప్పటికీ నిలిచిపోతాయి. ఇవాళ సంగీతం అంటే పదాల గారడి, చెవులు పగిలేలా విచిత్ర శబ్దాలు వింత శ్రేష్టలతో వంకర తింకరగా ఒళ్లు తిమ్మిరెక్కినట్లుగా చిందులు వేయడం భావం భాష తో సంబంధం లేకుండా పాటలు పాడి శ్రోతలు శోకించే స్థాయికి తీసుకొచ్చారు.

**ఆచారాలు సాంప్రదాయాలు**
భారతదేశంలో సాంప్రదాయం అనగానే అతిధి దేవోభవ గుర్తుకొస్తుంది. ఒక వ్యక్తి గడప దాటి మన ఇంటి ముందుకు రాగానే చెంబుతో నీళ్లు ఇచ్చి కాళ్లు కడుక్కోవాలని చెబుతారు. బొట్టుపెట్టి ఆహ్వానిస్తారు. తాగడానికి మంచి నీళ్లు అందించి వారి మంచి చెడులు గురించి ఆరా తీస్తారు. ఆ తర్వాత ఆతిథ్యాన్ని స్వీకరించాలని అన్న ప్రసాదాలను వడ్డించి తృప్తిగా భోజనం చేసిన తర్వాత పంపించడం ఆనాటి సాంప్రదాయం అతిధి అంటే దేవుడి తో సమానం అని అర్థం పూజలు చేయడం వల్ల కాదు దానం చేయడంతోనే పుణ్యం వస్తుందని నమ్మి ఆచరించారు. ఆరోగ్యంగా ఉన్నారు. ఇవాళ పలుకే బంగార మయ్యింది. మనుషుల మధ్య దూరం పెరిగి బంధాలకు విలువ తగ్గిపోయింది.మన కళ్ళముందు జీవితం గమ్యం చేరలేని ప్రయాణంగా మిగిలిపోతోంది..

# ఈ నెల 18 గురువారం నుండి నామినేషన్లను స్వీకరణ

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్



అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం ఏర్పాటుచేసి, నామినేషన్ల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18 నుండి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉన్నట్లు, ఈ నెల 21 న ఆదివారం మినహాయించి, మిగతా 7 రోజులు ఉదయం 11.00 గంటల నుండి మ. 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు తెలిపారు. నామినేషన్ వేయడానికి వచ్చు అభ్యర్థికి సంబంధించి 3 వాహనాలు మాత్రమే అనుమతించబడునని, మిగతా వాహనాలు 100 మీటర్ల దూరంలో ఉండాలని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నామినేషన్లు స్వీకరించనున్నట్లు రిటర్నింగ్ అధికారి చాంబర్ లో ఒకేసారి ఐదుగురికి మాత్రమే అనుమతి ఉందని ఆయన తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఒక ప్రపోజర్, గుర్తింపు పొందని పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ప్రపోజర్లు ఉండాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు దేశంలో ఎక్కడైనా ఓటు హక్కు కలిగి ఉండవచ్చని, ప్రపోజర్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటుహక్కు కలిగి ఉండాలని ఆయన అన్నారు. బ్యాలెట్ పేపర్ లో ముద్రణకు చిహ్నాలు ఎన్నికల సంఘం నుండి వస్తాయని, ఫోటోల విషయంలో అభ్యర్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 26న అదే ఛాంబర్ లో స్క్రూటినీ ప్రక్రియ చేపట బడుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 29 వరకు ఉపసంహరణ కు గడువు వున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులకు కలెక్టరేట్ లో సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, లేటెస్ట్ నామినేషన్ పత్రం ప్రింట్, అఫిడవిట్ పత్రాలను అందుబాటులో ఉంచినట్లు, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. నామినేషన్ ఫారం-2ఏ లో, అఫిడవిట్ ఫారం-26లో సమర్పించాలన్నారు. అఫిడవిట్ లో అన్ని కాలమ్ లు పూర్తి చేయాలన్నారు. అభ్యర్థులు ఎన్నికల ఖర్చు విషయమై తాజా బ్యాంక్ ఖాతాలు తెరవాలని, ఎన్నికల సంబంధ లావాదేవీలన్ని ఈ ఖాతా ద్వారానే జరపాలని ఆయన అన్నారు. అభ్యర్థి కి రూ. 25 వేలు సెక్యూరిటీ డిపాజిట్, ఎస్సి, ఎస్టీ అభ్యర్థులు అయితే, రూ. 12 వేల 5 వందలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. అన్ని రకాల అనుమతుల కొరకు సువిధ సింగిల్ విండో ద్వారా దరఖాస్తులు చేయాలని, దరఖాస్తు 48 గంటల ముందస్తుగా చేయాలని ఆయన అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాల న్నారు. నామినేషన్ స్వీకరణ చెక్ లిస్ట్ అందజేసి, దాని ప్రకారం సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిటిఓ సత్యనారాయణ, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిఎస్పీ పార్టీ ప్రతినిధి బి. బాలరాజు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి వై. విక్రం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్జీపీఆర్ఎస్ బలోపేతానికి

# కాంగ్రెస్ కట్టుబడి ఉంది

## నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్



ఖమ్మం టౌన, ఏప్రిల్15(జనంసాక్షి) జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆర్జిపిఆర్ఎస్పై అవగాహన అప్పటి కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ స్థాపించిన ఆర్ జి పి ఆర్ ఎస్ బలోపేతానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని నగర కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్జీపిఆర్ఎస్ జోనల్ కన్వీనర్ మహమ్మద్ జావేద్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గల ప్రజాప్రతినిధులకు ఆర్ జిపిఆర్ఎస్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జిపిఆర్ఎస్ రాష్ట్ర ఇంచార్జి కిరణ్ మూగభాస్, రాష్ట్ర కన్వీనర్ రాచమల్ల సిద్దేశ్వర, పిసిసి సెక్రటరీ కశపాక రాజేష్ లతో పాటు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ అనేది అట్టడుగు స్థాయి ప్రజలకు వారి రాజకీయ అవకాశాలను విస్తరించడం తో పాటు పంచాయతీరాజ్ సంస్థలను స్థానిక సంస్థలలో భాగస్వామ్యం చేయడానికి ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్ గాంధీ ప్రకటించిన అధికారులను అమల పరుస్తూ ఆర్ జి పి ఆర్ ఎస్ ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఆర్ జీ పి ఆర్ ఎస్ తో పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్స్, అర్బన్ లోకల్ బాడి ప్రతినిధులలో అధికార వికేంద్రీకరణ, అక్షరాస్యత పెంపొందించడం, స్థానిక స్వీయ ప్రభుత్వాల పాత్ర మరియు అధికారం గురించి పౌరులలో అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో కాంగ్రెస్ అధికారం చేపట్టగానే తెలంగాణలో ఏ విధంగానైతే ఆరుగారెంటీలను అమలుపరుస్తుందో, దేశంలో కూడా ఐదు న్యాయాలను అమలుపరుస్తుందని తెలిపారు. యువ న్యాయం, మహిళా న్యాయం, రైతు న్యాయం, శ్రామిక న్యాయం, సమన్యాయం వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, ఫాతిమా జోహరా, ఖమ్మం జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్ కమర్తపు మురళి, గజ్జెల లక్ష్మి, రాఫిధ ముస్తఫా, రావూరి కరుణ, వడ్డే నారాయణ, తది తరులు పాల్గొన్నారు.

# రైళ్లలో సాధారణ బోగీల పెంపుకు ఉద్యమం




కారేపల్లి, ఏప్రిల్ 15(జనంసాక్షి): రైళ్లలో సాధారణ బోగీలు సంఖ్య 5 తక్కువ కాకుండా ఏర్పాటుకు రైలులో సాధారణ బోగీల సాధన సమితీ ఆధ్వర్యంలో గాంధేయ మార్గంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టినట్లు సాధన సమితీ జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికపండ్ల అశోక్ తెలిపారు. సోమవారం కారేపల్లి మండలంలో కొత్త కమలాపురంలో ప్రతి రైలులో ఐదు సాధారణ బోగీలు ఏర్పాటు డిమాండ్ చేస్తూ ప్రధాన మంత్రికి ఉత్తరాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా డాక్టర్ పరికపండ్ల అశోక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి రోజు 30 కోట్ల మంది రైళ్ల ద్వారా ప్రయాణిస్తున్నట్లు అంచనా ఉందన్నారు. రైళ్లలో సాధారణ బోగీలు ఒకటి, రెండుపెట్టడం వలన సామాన్యులు తొక్కిసలాటలో ప్రయాణిస్తూ ప్రమాదలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రైలులో సాధారణ రైలు బోగీల ను కనీసం ఐదు పెంచాలని ది. ప్రైమ్ మినిస్టర్, ప్రైమ్ మినిస్టర్ ఆఫీసర్, 152 సౌత్‌బ్లాక్ రెసినా హిల్స్, న్యూఢిల్లీ-110011 అడ్రస్‌కు పోస్టుకార్డులను పంపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సాధన సమితి మహబుబాబాద్ జిల్లా కన్వీనర్ బేతి వెంకటేశ్వర్లు, గ్రామపెద్దలు వడ్డే సీతారామయ్య, కొదుమూరి పుల్లయ్య, వడ్డె వీరభద్రయ్య, ప్రమీల, నాగయ్య, రాములు, లక్ష్మి, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుపాషా

## బీఆర్ఎస్ పాలన పేదలందరు బాధితులే- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్

కారేపల్లి, ఏప్రిల్ 15(జనంసాక్షి) :



కారేపల్లి మండల బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె.గౌసుపాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం కారేపల్లి మండల వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌసుపాషాకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలన నియంతృత్వంగా సాగిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో సామాన్యులు బాధితులుగా మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు సంక్షేమ ఫలాలు కోసం 30 శాతం కమీషన్లు ఇవ్వాల్సిన దుస్థితిని గత కేసీఆర్ ప్రభుత్వం హాయాంలో సాగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి 6 గ్యారంటీలు అమలు చేసి చూపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజారంజక పాలవకు ప్రతి ఒక్కరు ఆకర్షితులవుతున్నారన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ బాఙీ మెజార్జీ కి తీసుకరావటానికి ప్రతి ఒక్కరు కృషి చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో పీసీసీ మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కారేపల్లి మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), గుగులోత్ భీముడు, బోడా సేట్‌రాం, దారావత్ వినోద్, నునావత్ సాయికిరణ్, నాగవేణి, భూక్యా బాలు తదితరులు పాల్గొన్నారు.

# మదగాని రాములమ్మ కు ప్రముఖుల నివాళ్లు

కారేపల్లి, ఏప్రిల్ 15(జనంసాక్షి):

ప్రముఖ రియల్టర్ మదగాని వెంకటేశ్వర్లు మాతృమూర్తి సంస్మరణకార్యక్రమంలో సోమవారం కారేపల్లిలో జరిగింది. ఈకార్యక్రమానికి వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు హాజరై రాములమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసీ నివాళ్లు అర్పించారు. నివాళ్లు అర్పించిన వారిలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, సోసైటీ చైర్మన్ దుద్దినేని శ్రీనివాసరావు, సంత ఆలయ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ బానోత్ దేవ్లానాయక్, ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ ఎండీ.హనీఫ్, సోసైటీ డైరక్టర్ దేగల ఉపేందర్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, బీఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివారావు, అడపా పుల్లారావు, ఆదెర్ల రామారావు, వాంకుడోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

## - భారీగా తరలివచ్చిన ప్రజలు



గుండాల, ఏప్రిల్ 15 (జనం సాక్షి)
వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల మరియు ఎల్వీ ప్రసాద్ నేత్రా వైద్య విజ్ఞాన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గుండాల గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు .ఈ శిబిరాన్ని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా దేశవ్యాప్తంగా వందలాది కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్నలను పొందుతుందన్నారు. మారుమూల ప్రాంతమైన గుండాల గ్రామంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ వారు ఈ చక్కటి కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కంటి వైద్య శిబిరం ద్వారా 400 మంది పరీక్షలు నిర్వహించుకోగా 150 మంది ఆపరేషన్లకు అర్హులుగా గుర్తించి ఎల్వి ప్రసాద్ నేత్ర విద్య వైజ్ఞాన సంస్థకు రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహణకు తోడ్పడిన ఎల్వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తోడ్పాటునందిస్తామని తెలిపారు. గుండాల మండలం ఆర్.ఎం.పి వైద్యుల సంఘం నుండి 20వేల రూపాయలు విలువ చేసే కంటి చుక్కల మందులను పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్ కార్యదర్శి కోశాధికారులు పుల్లఖండం ఉపేందర్ రావ్, అనుములు వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘ నాయకులు గౌరిశెట్టి శ్రీనివాస్, వాసవి క్లబ్ ఆఫ్ గ్రీన్ ఫీల్డ్ సభ్యులు,ఎల్.వి.ప్రసాద్ వైద్య సిబ్బంది, మరియు గుండాల మండల ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.



# టీజీవో భవనంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



ఖమ్మం, ( జనం సాక్షి):
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ సృష్టికర్త, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతిని ఖమ్మంలోని టీజీవో భవన్లో ఆదివారం నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓస్ అసోసియేట్ ప్రెసిడెంట్ రమేష్, జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్, టీ.జీ ఓస్ .మహిళా అధ్యక్ష,కార్యదర్శులు ఉష్శ్రీ, సుధారాణి, జిల్లా ఖజానా అధికారి వి సత్యనారాయణ జిల్లా కార్యవర్గ సభ్యులు నయీం పాషా, వల్లోజీ శ్రీనివాసరావు, డాక్టర్ హరీష్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ రమేష్, డాక్టర్ బట్టు వెంకన్న, ఎన్. వి. కృష్ణారావు, %జీ.ఎ%. రామకృష్ణ, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, పేరాల శ్రీనివాసరావు, మోదుగు వెంకటేశ్వర్లు, విక్రమ్, సాదిక్ ఆలీ, శంకర్, %ూ.ఎ.చీ% రాజు, టీఎన్జీవోస్ నాయకులు గుంటపల్లి శ్రీనివాసరావు, గంగవరపు బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, దుర్గాప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు ఏపూరి మధుసూదన్ రావు, చెరుకుపల్లి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీరారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాలు సోమవారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ హాజరై మాట్లాడారు.నల్లగొండ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లను కాంగ్రెస్ ప్రభుత్వమే కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10 లక్షలు చేసిందన్నారు. ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మహిళలకు వడ్డీ లేని రుణాలను, వచ్చే రెండు నెలల్లో రెండు లక్షల ఉద్యోగాలను ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఎన్ఎస్ యుఐ కార్యకర్తలు నాయకులు ఎంపీ ఎలక్షన్ లలో ముందు ఉండి విస్తృత ప్రచారం చేయాలని,పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ యుఐలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందని, తాను ఎమ్మెల్సీ స్థానంలో ఉన్నానంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, అసెంబ్లీ నియోజకవర్గ ప్రెసిడెంట్ బంధం విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజబోయిన శ్రీకాంత్, టౌన్ ప్రెసిడెంట్ చింత నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఉత్సవాలు ప్రారంభం

యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం ఏప్రిల్ 15 (జనం సాక్షి )
తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీరామనవమి పురస్కరించుకొని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ఉత్సవాలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్టా దేవతలకు అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ పురోహితుడు వెన్న కూచి రమాకాంత్ శర్మ , రఘు రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు

పాలకవీడు (జనంసాక్షి):
మండలం, భవానిపురం డెక్కన్ సిమెంట్స్ కర్మాగారంలో వారం రోజుల పాటు నిర్వహించే 2024 వ సంవత్సరపు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను సంస్థ వైస్ ప్రెసిడెంట్ యన్.శ్రీనివాస రాజు ప్రారంభించి అగ్ని ప్రమాదాలు ఏర్పడకుండా తీసుకోవలసిన ప్రాథమిక జాగ్రత్తలు, పాటించవలసిన ప్రమాణాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యం.వేణు తన బృందంతో అగ్ని ప్రమాదాల నివారణ మరియు వాటిని ఎదుర్కొనే పద్ధతుల గురించి మాక్ డ్రిల్ నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్,వివిధ శాఖల అధిపతులు, పి.యస్.రావ్ మెకానికల్. డీ.కళ్యాణ్ చక్రవర్తి, మైన్స్, పి.నర్సింహ రెడ్డి, ఎలక్ట్రికల్, జగన్ మోహన్ రావు, ప్రాజెక్ట్స్, కే.వి.యల్.నర్సింహ రావ్,గోపాల కృష్ణ, సిపిపి యన్.యస్.ప్రవీణ్ కుమార్, ఇన్స్ట్రుమెంటేషన్, యం.డి. మస్తాన్, ప్రాసెస్ వెంకటేశ్వర్లు, స్టోర్స్,తిరుపతి ,అకౌంట్స్, రమణ - కమర్షియల్, రమేష్, శ్రీనాథ్, -సివిల్, మరియు కంపెనీ స్టాఫ్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రంలో ఈసీసీ డే

చిట్యాల ఏప్రిల్ 15 (జనం సాక్షి):
చిట్యాల మండలం నేరడ గ్రామం అంగన్వాడీ కేంద్రంలో ఈసిసి డే నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రోజా విచ్చేసి మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బాల్య ఆరంభ దశ విద్య ప్రోగ్రెస్ కార్డు ప్రాముఖ్యతను పిల్లల తల్లిదండ్రులకు వివరించడం జరిగింది బాల్యారంభ దశలో విద్య ద్వారా పిల్లలు అభివృద్ధి నైపుణ్యాలు గుర్తించి వారికి ప్రతి మూడు నెలలకు ఒకసారి అభివృద్ధిని గుర్తించడం జరుగుతుంది. పిల్లలు నేర్చుకున్న నైపుణ్యాలను తల్లిదండ్రుల ముందర ప్రదర్శించడం పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించడం ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించడం జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అలివేలు మంగ,సుజాత,నాగరాణి తదితరులు పాల్గొన్నారు.



## ఇంట్లో చోరీ

### ఐదున్నర తులాల బంగారం -70 తులాల వెండి చెంబు అపహరణ

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 15
దేవరకొండ పట్టణానికి చెందిన శవ్వ మల్లికార్జున్ ఇంట్లో ఐదున్నర తులాల బంగారం, దేవుడి దగ్గర ఉన్నటువంటి 70 తులాల వెండి చెంబు అపహరించిన ఘటన సోమవారం జరిగింది. చోరీ జరిగిన ప్రదేశాన్ని స్థానిక పోలీసులు పరిశీలించారు. ఇంట్లో దాచి ఉన్న ఐదున్నర తులాల బంగారం 70 తులాల వెండి చోరీకి గురి అయినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరకొండ సిఐ నరసింహులు తెలిపారు.

### మిత్రుని కుమార్తెకు ఆర్థిక సాయం

చిట్యాల ఏప్రిల్ 15(జనం సాక్షి):
చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సోమ వారం1998 99 10వ తరగతి విద్యార్థులు, 20 సంవత్సరాల క్రితం చనిపోయిన మిత్రుడు గోధుమ గడ్డ కరుణాకర్ రెడ్డి కూతురు కు ఉన్నత చదువులకు కొరకు మిత్రులు అందరూ కలిసి 66 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాతి శ్రీనివాస్ గౌడ్, చెరుకు పాండు, గుండాల జంగయ్య, బుట్టి వెంకటేష్, ఆరూరి రమేష్, ఆరూరి శ్రీనివాస్ ,బొంతల నరేందర్ రెడ్డి ,బొంతల సుధాకర్ రెడ్డి, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

